**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 259 | శనివారం 19-04-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## బెట్టింగ్ యాప్‌లపై త్వరలోనే నిషేధం

**సమగ్రచట్టం తెస్తామన్న మంత్రినారా లోకేశ్**

**అమరావతి,ఏప్రిల్18:** బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామని మంత్రి లోకేష్ హెచ్చరించారు. బెట్టింగ్ యాప్‌లపై లోకేష్ స్పందించారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని తనకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ఎక్స్‌లో పెట్టిన ఒక పోస్టుపై లోకేష్ తీవ్రంగా స్పందించారు. బెట్టింగ్ యాప్‌లపై రాష్ట్రంలో ఉక్కుపాదం మోపుతామన్న లోకేష్.. ఏపీలో బెట్టింపు యాప్‌ల నిషేదానికి సమగ్ర విధానాన్ని తీసుకువస్తామని తెలిపారు. ఇది దేశానికే ఆదర్శంగా ఉండే విధానంగా ఉంటుందని చెప్పారు. న్యాయపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకుని బెట్టింగ్ సంస్కృతిని ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. బెట్టింగ్ యాప్‌ల వలన జీవితాలు నాశనం అవుతున్నాయని పేర్కొన్నారు. అనేక మంది బెట్టింగ్ యాప్‌లకు ఆకర్షితులై ఆర్థికంగా దెబ్బతింటున్నారని, ఇట-వంటి పరిస్థితి నుంచి వారిని కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. బెట్టింగ్ యాప్‌లలో జూదం ఆడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు కూడా చైతన్యం కావాల్సి ఉందన్నారు.

## అమరావతిలో 2న ప్రధాని మోడీ పర్యటన

**మంత్రులతో ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు**



**అమరావతి,ఏప్రిల్18:** ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించబోతున్న వేళ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యటన ఏర్పాట్లకు సంబంధించి మంత్రులతో కమిటీలను ఏర్పాటుచేసిది. రాజధాని అమరావతి ప్రాంతంలో ప్రధాని పర్యటన కొనసాగనుంది.. భారత ప్రధాన మంత్రి రాజధాని పునఃనిర్మాణ పనులను ప్రారంభించబోతున్నారు .. ఇప్పటికే ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై ఫోకస్ పెట్టింది కూటమి ప్రభుత్వం.. అందులో భాగంగా.. ప్రధాని మోడీ ఏపీ పర్యటన ఏర్పాట్లకు సంబంధించి ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు దారీ చేసింది.. మంత్రులు పొంగూరు నారాయణ, నారా లోకేష్, పయ్యావుల కేశవ్, సత్యకుమర్ యాదవ్, నాదెండ్ల మనోహర్.. కొల్లు రవీంద్ర సభ్యులుగా ఆర్గనైజింగ్ కమిటీ ఏర్పాటు అయ్యింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్ల పరిశీలన.. సభ జరిగే ప్రాంతంలో ఏర్పాట్లు- ... ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని కమిటీ నిర్ణయాలు తీసుకోనుంది. ఇప్పటికే ప్రధాని మోడీ పర్యటన కోసం నోడల్ ఆఫీసర్‌గా వీర పాండ్యన్‌ను నియమించింది. రాజధాని అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఇప్పటికే ఖరారైంది. మే 2వ తేదీన సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను ప్రారంభించనున్నారు ప్రధాని.. పునఃప్రారంభోత్సవ కార్యక్రమం కోసం సచివాలయం వెనక బహిరంగ సభ వేదికను ఏపీ సర్కారు ఎంపిక చేసింది. ఇందుకోసం ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించింది. ఈ క్రమంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని ప్రభుత్వం నియమించింది. మరోవైపు భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. రాజధాని నిర్మాణాల పునఃప్రారంభోత్సవ కార్యక్రమంకు 5 లక్షల మంది హాజరవుతారనే అంచనాతో ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో

# భారీ వర్షం

### కొన్నిచోట్ల వడగళ్ల వర్షంతో ఈదురుగాలులు

**పలుచోట్ల కూలిన చెట్లు..ట్రాఫిక్‌కు అంతరాయం**

**నగరంపై కుములోనింబస్ మేఘాలు ఆవరణ**



**హైదరాబాద్,ఏప్రిల్18: హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్ఆర్‌నగర్, బోరబండ, అమీర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు- కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది.**

**హైదరాబాద్,ఏప్రిల్18:** హైదరాబాద్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ఎస్ఆర్‌నగర్, బోరబండ, అమిర్‌పేట, పంజాగుట్ట, మధురానగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, కోఠి, సుల్తాన్‌బజార్, బేగంబజార్, అబిడ్స్, నాంపల్లి, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడలో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడింది. మెహదీపట్నం, మాసబ్‌ట్యాంక్, కార్వాన్, బోయినపల్లి, తిరుమలగిరి, అల్వాల్, మారేడ్‌పల్లితో పాటు- కుత్బుల్లాపూర్ పరిసరాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తుంది. గుండ్లపోచంపల్లి, దుండిగల్, దూలపల్లి, బహదూర్‌పల్లి, మియాపూర్, నానక్‌రామ్‌గూడలో వానపడుతున్నది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చైతన్యపురి, దిల్‌షుఖ్‌నగర్, మియాపూర్, గచ్చిబౌలి, వనస్థలీపురం తదితర ప్రాంతాల్లో వానకురిసింది. గాంధీ భవన్ ప్రాంతంలో భారీ చెట్టు నేలకూలింది. చంపాపేట, సైదాబాద్, సరూర్‌నగర్‌తో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. వర్షం కారణంగా పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిచిపోయింది. మరో వైపు వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తుందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నాంపల్లి రెడ్‌హిల్స్‌లో రోడ్డుపై ఓ భారీ వృక్షం కూలిపోయి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. దీంతో అది ఒక్కసారిగా పేలిపోయింది. అస్మాన్‌గఢ్ విద్యుత్ డివిజన్ పరిధిలో 67 ఫీడర్లు ట్రిప్ అయ్యాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల్లో జాప్యం చోటు- చేసుకుంది. బషీర్‌బాగ్‌లో పీజీ లా కాలేజ్ ఎదుట రోడ్డుపై ఓ చెట్టు కూలిపోయింది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## ఛత్తీస్‌ఘడ్‌లో 33 మంది నక్సల్స్ లొంగుబాటు

**అందరూ లొంగిపోవాలని అమిత్ షా పిలుపు**



**రాయ్‌పూర్,ఏప్రిల్18:** వచ్చే ఏడాది మార్చి 31 నాటికి నక్సలైట్లను తుదముట్టిస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా గురువారం మరోమారు ప్రకటించిన నేపథ్యంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో 33 మంది నక్సలైట్లు శుక్రవారంనాడు లొంగిపోయారు. వీరిలో 17 మంది నక్సల్స్‌పై రూ.49 లక్షల రివార్డు ఉంది. తాజాగా లొంగిపోయిన వారిలో తొమ్మిది మంది మహిళలతో సహా 22 మంది సీనియర్ పోలీసులు అధికారులు, సీఆర్‌పీఎఫ్ ముందు లొంగిపోయారు. ఆ తర్వాత మరో 11 మంది పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. వీరిలో ఇద్దరు మహిళా నక్సల్స్ ఉన్నారు. మావోయిస్టు సిద్ధాంతాల భావజాలం, స్థానిక గిరిజనలపై జరిగిన దురాగతాలపై విసిగిపోయి లొంగిపోతున్నట్టు- వీరంతా ప్రకటించారని సుక్మా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ చవాన్ తెలిపారు. మారుమూల గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు- రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రివార్డులను అందచేస్తామన్నారు. అజ్ఞాతంలో ఉన్న నక్సల్స్ సాధ్యమైనంత త్వరగా లొంగిపోవాలని, జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా శుక్రవారం నాడు మరోసారి పిలుపునిచ్చారు. 2026 మార్చి 31 కల్లా నక్సల్స్ బెడద నుంచి దేశానికి విముక్తి కలిగించాలనే కృతనిశ్చయంతో కేంద్రం ఉందని స్పష్టం చేశారు. ఛత్తీసగఢ్‌లోని బిజాపూర్ జిల్లాలో 22 మంది మావోయిస్టులను కోబ్రా కమెండోలు, ఛత్తీస్‌గఢ్ పోలీసులు అరెస్టు చేశారని, వారి నుంచి అధునాతన ఆయుధాలు, పేలుడు సామగ్రి స్వాధీనం చేసుకున్నారని అమిత్‌షా తెలిపారు. 11 మంది మావోయిస్టులు కూడా సుక్మా జిల్లా బడేసేటీ- పంచాయతీలో లొంగిపోయారని, దీంతో నక్సల్స్ బెడద నుంచి ఆ పంచాయతీకి విముక్తి లభించిందని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

**- ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్**

**- జపాన్ పారిశ్రామిక, వ్యాపారవేత్తలతో రేవంత్ పిలులు**




**హైదరాబాద్,ఏప్రిల్18:** తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చెందాలని జపాన్ పారిశ్రామిక, వ్యాపారవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోలో తెలంగాణ రాష్ట్ర అధికారిక బృందం పాల్గొని, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించింది. వివిధ రంగాలకు చెందిన దాదాపు 150 మందికి పైగా జపాన్ పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రోడ్ షోలో మాట్లాడిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జపాన్ పారిశ్రామికవేత్తలు తెలంగాణలో పెట్టు-బడలు పెట్టేందుకు రావాలని సాదరంగా ఆహ్వానించారు. దేశంలోనే కొత్త రాష్ట్రం.. అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణ మీకు హృదయపూర్వకంగా స్వాగతం పలుకుతోంది.. జపాన్‌ను ఉదయించే సూర్యుడి దేశం అని పిలుస్తారు. మా ప్రభుత్వ నినాదం 'తెలంగాణ రైజింగ్'. ఈ రోజు తెలంగాణ జపాన్‌లో ఉదయిస్తోంది,' అన్నారు. టోక్యో చాలా గొప్ప నగరం. ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజలు సౌమ్యులు, మర్యాదస్తులు, క్రమశిక్షణ కలిగినవారు. మీ నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడానికి టోక్యో నుంచి చాలా నేర్చుకున్నాను,..' అని అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం గల ప్రతిభ, స్థిరమైన విధానాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని జపాన్ వ్యాపారవేత్తలకు మాటిచ్చారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబులిటీ- సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టె-క్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెట్టు-బడులు పెట్టాలని.. భారత్, జపాన్ కలిసికట్టు-గా ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారత రాయబారి సిబి జార్జ్ భారత్-జపాన్ మధ్య బలపడుతున్న ఆర్థిక సంబంధాల గురించి మాట్లాడారు. జెట్రో (జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ మాట్లాడుతూ.. తెలంగాణతో సహకారాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి నెట్ జీరో ఇండస్ట్రియల్ సిటీ-గా హైదరాబాద్లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ, దేశంలోనే అద్భుతంగా నిర్మించ తలపెట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్ పై ప్రచార వీడియోలను రాష్ట్ర ప్రభుత్వం ఈ వేదికపై ప్రదర్శించింది.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభలో మహిళలకు పెద్దపీట


**ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్న పార్టీ అధినేత కెసిఆర్**



**గజ్వెల్,ఏప్రిల్18:** ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని పార్టీ అధినేత కెసిఆ సూచించారు. మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండాల న్నారు. సభపై ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన పార్టీ మహిళా నేతలతో పాటు పలువురు నాయకు లతో పార్టీ అధినేత కేసీఆర్ సమావేశమయ్యారు. సభలో మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు-, సభ విజయవంతంలో వారి భాగస్వామ్యం, అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణకు సంబంధించిన తగిన సూచనలు చేస్తూ కేసీఆర్ ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత, ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు, పార్టీ మహిళా నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి హాజరైన వారిలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వొడితెల సతీష్ కుమార్, పార్టీ మహిళా నేతలు మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, టీఎస్‌పీఎస్సీ మాజీ మెంబర్ సుమిత్రా తనోబా, గిడ్డంగుల శాఖ మాజీ ఛైర్ పర్సన్ రజినీ సాయిచంద్, నవీన్ ఆచారి, పార్టీ నేతలు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గాదరి బాలమల్లు, కల్వకుంట్ల వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యలు అభ్యంతరకరం

**సుప్రీం తీర్పులపై కపిల్ సిబల్**



**న్యూఢిల్లీ,ఏప్రిల్18:** సుప్రీంకోర్టు అథారిటీని ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడంపై కపిల్ సిబల్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ధన్‌ఖడ్ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావడం తనను విచారానికి, దిగ్భ్రాంతితికి గురిచేసిందని అన్నారు. తమిళనాడు బిల్లులను క్లియర్ చేస్తూ సుప్రీంకోర్టు ఇటీవల కొన్ని కీలక వ్యాఖ్యలు చేసింది. గడువులోగా గవర్నర్లు, రాష్ట్రపతి బిల్లులు క్లియర్ చేయాలని పేర్కొంది. అయితే సుప్రీం వ్యాఖ్యలను ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ ప్రశ్నించడం ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. ధన్‌ఖడ్ వ్యాఖ్యలపై సీనియర్ న్యాయవాది, రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ తాజాగా కౌంటర్ ఇచ్చారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రపతిని ఆదేశించే విధంగా న్యాయ వ్యవస్థ వ్యహరించడాన్ని జగ్‌దీప్ ధన్‌ఖడ్ వ్యతిరేకించారు. రాజ్యాంగంలోని 142వ అధికరణ ద్వారా సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు వర్తిస్తాయని, అయితే ఆ అధికరణ ప్రజాస్వామ్య వ్యవస్థలపై న్యూక్లియర్ మిజైల్స్ తరహాలో వాడుతున్నారని ఆరోపించారు. డెడ్‌లైన్ ప్రకారం పనిచేయాలని రాష్ట్రపతిని ఆదేశించడం సరికాదన్నారు. జడ్జీలే శాసనసభ వ్యవహారాలు చూస్తున్నట్టు-, ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు అమలు చేస్తుటు-÷-న్ట, సూపర్ పార్లమెంటు-ను నడిపిస్తున్నట్టు- ఉందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 145(3) ప్రకారం మాత్రమే రాజ్యాంగాన్ని ప్రశ్నించే హక్కు ఉంటు-ందని, ఇందుకు ఐదు, అంతకుమించి ఎక్కువ మంది జడ్జీలతో ధర్మాసనం ఏర్పాటు- చేయాలని అన్నారు.

# మజ్లిస్ పార్టీ ఉచ్చులో కాంగ్రెస్, బిఆర్ఎస్

**మూడు పార్టీలది తెలంగాణను ముంచే ఎజెండా**

**ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో మంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,ఏప్రిల్18:** ప్రజలను దోపిడీ చేసి.. ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడి.. ప్రజల రక్తం తాగిన మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు జీ హుజూరంటున్నాయని కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై కిషన్ రెడ్డి విర్శలు గుప్పించారు. ఈ మూడు పార్టీలు కలిసి తెలంగాణను ముంచే ఎత్తుగడలు వేస్తున్నాయని ఆయన ఆరోపించారు. శుక్రవారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని.. పార్టీ నాయకులు, శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ- చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మజ్లిస్ పార్టీకి వంగి వంగి సలాం కొడుతున్న రాహుల్ గాంధీ, కేసీఆర్‌లకు బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. రజాకార్ల వారసత్వాన్ని పొందిన మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా జాతీయ వాద భావనతో బీజేపీ పోటీ- చేస్తోందని వివరించారు. మజ్లిస్ పార్టీ,రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారుల వారసత్వాన్ని బీజేపీ కొనసాగిస్తోందని గుర్తు చేశారు. మజ్లిస్ పాత బస్తీకే మాత్రమే పరిమితం కాలేదని.. ఆ పార్టీ ప్రస్తుతం తెలంగాణలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాప కింద నీరులా విస్తరిస్తోందంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీని ఓడించాలనే లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీకి విజయాన్ని కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ మూడు పార్టీలు ఒకే తానుముక్కలుగా కలిసి పని చేస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో మజ్లిస్‌ను గెలిపించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలు చైతన్యంగా ఆలోచించక పోతే,మళ్లీ రజాకార్ల పాలన లాంటి పరిస్థితులు దాపురించే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మజ్లిస్ పార్టీ నాయకులు.. పాత బస్తీలోని హిందువుల ఇళ్లను స్వాధీనం చేసుకుని ప్రజలను ఖాళీ చేయించిన ఘటనలు చాలానే ఉన్నాయన్నారు. తెలంగాణను, హైదరాబాద్‌ను బలి చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు వెనుకాడడం లేదన్నారు. ప్రజలను జాగృతం చేయాలనే పవిత్ర ఉద్దేశంతోనే హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పోటీ- చేస్తోందని చెప్పారు.

## సభాస్థలిని పరిశీలించిన ఖానాపురం నాయకులు

**వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, ఏప్రిల్, 18, తొవ్వ ప్రతినిధి:**



ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి సూచన మేరకు సభాస్థలని, పార్కింగ్ ఏర్పాట్లను, అంతర్గత రోడ్ల ఏర్పాటును ఖానాపురం మండల నాయకులు పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖానా పురం మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ బాలు నాయక్, భూసఅశోక్ యాదవ్, రంగాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు బంధారపు శ్రీనివాస్ గౌడ్, కొత్తూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ రమేష్, వార్డు మెంబర్లు పోతరాజు కుమారస్వామి, కోరే రాము, తదితరులు పరిశీలించడం జరిగింది.

## ఏరియా ఆసుపత్రిలో అగ్నిమాపక వారోత్సవాలు




**యాదాద్రి జిల్లా: రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 18**

రామన్నపేట మండల కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం ఏరియా హాస్పిటల్ లో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు చేయు జాగ్రత్తలను అగ్నిమాపక సిబ్బంది వైద్య సిబ్బందికి ప్రమాదం జరిగినప్పుడు ఎలా రక్షించుకోవాలో ఎలా కాపాడుకోవాలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిన్టెంట్ మరియు డాక్టర్ సిబ్బంది అగ్నిమాపక అగ్నిమాపక అధికారి మధుసూదన్ రెడ్డి ఎస్ ఎఫ్ ఓ మరియు లీడింగ్ ఫైర్ మాన్ రామ్ నర్సయ్య, షఫీ బ్యాగ్ జీ, రవి, కృష్ణ, ఎం పాండు ,నరేష్ ,జె వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా
# నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన



**తోవ్వ,బయ్యారం,ఏప్రిల్.18:**

వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ముస్లింలు,మైనారిటీ సంఘాలు శుక్రవారం శాంతియుత నిరసనలు తెలిపాయి.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపడుతున్నామని తెలిపారు.ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించి సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.దీనిని ముస్లిం సమాజం, వక్ఫ్ సంస్థలను లక్ష్యంగా చేసుకునే “తిరోగమన చర్య”గా పేర్కొంది.ఈ బిల్లు వక్ఫ్ బోర్డు స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తుందని, వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి తీసుకువస్తుందని వారు ఆరోపించారు. సవరించిన వక్ఫ్ చట్టంలోని అతిపెద్ద నిబంధన ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో, చేర్చడంపై ప్రధానంగా ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది.ఈ చర్య వలన ముస్లింలు తమ మతాన్ని ఆచరించే స్వేచ్ఛను దెబ్బతీస్తుందని వారు ఆరోపిస్తున్నారు.ఇదే విషయం సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఇటువంటి నల్ల చట్టాలను తీసుకువచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని వారు కేంద్ర సర్కార్ కు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ షరీఫ్, షేక్ బాబా,షేక్ ఖాసిం పీరా,షేక్.జిలాని,షేక్ యాకుబ్ పాషా,షేక్ యాకుబ్ పాషా,షబ్బీరుద్దీన్,మహమ్మద్ గౌస్, షేక్ బడా సయ్యద్,మహమ్మద్ సలీం, షేక్ లతీఫ్,సయ్యద్ మౌలా,జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కోనుగోలు కేంద్రాన్ని
# ప్రారంభించిన ఎమ్మెల్యే



**య్యారం,తోవ్వ,ఏప్రిల్ 18.**

బయ్యారం మండలం చోక్ల తండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు.పీఏసీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని చోక్ల తండ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు.ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుల అకౌంట్ లో బోనస్ డబ్బులు జమ చేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్,తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేల్పుల శ్రీను,బానోత్ రాము,శ్రీను,వల్లాల వెంకన్న, జక్కుల దేవేశ్వరరావు, రంగయ్య,తెజావత్ రాంచంద్ నాయక్,హుస్సేన్,కోండయ్య, సుధాకర్,మంగిలాల్, రవీందర్, వినోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి జంతువులను వేటాడే వ్యక్తిపై కేసు నమోదు

### -బయ్యారం ఫారెస్ట్ రేంజి అధికారి సువర్చల



**తోవ్వ,బయ్యారం,ఏప్రిల్ 18.**

బయ్యారం రిజర్వ్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని, బాలోజిపేట అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడి, ఉచ్చులతో వాటిని చంపి మాంసాన్ని విక్రయించే బాలాజీ పేట గ్రామానికి చెందిన కృష్ణ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారి సువర్చల శుక్రవారం మీడియాకు తెలిపారు.ఈ సందర్భంగా డిఆర్ఓ ఉమారాణి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ ప్రాంతంలోని అటవీ జంతువులను వేటాడుతూ, వాటిని చంపి విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో, ఈ నెల 17న అటవీ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసి వలపన్ని పట్టుకొని అటవి జంతువుల సంరక్షణ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవరైన అటవి జంతువుల ను, వేటాడి చంపితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అడవిని రక్షించి,అడవి జంతువుల సంరక్షణ చేయడంతో పర్యావరణనికి మేలు చేకూరుతుందని, ఎవరు అడవిలోకి వెళ్ళి అడవి జంతువులను చంపే అధికారం లేదని,మానవ మనుగడకు జంతువులు ఎంతో ముఖ్యమో,అడవి సంరక్షణ చేయడం కూడా అంతే ముఖ్యమని ఫారెస్ట్ అధికారుల అన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి స్థల పరిశీలన



**తోవ్వ,బయ్యారం,ఏప్రిల్ 18.**

బయ్యారం మండలం కొత్తపేట-గంధంపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో స్థానిక (చెరువు) ఊర కుంటా పరిధిలో భారత దేశ మొట్ట మొదటి మహిళ మాజీ ప్రధాని, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరా గాంధీ” విగ్రహా ప్రతిష్టకు శుక్రవారం స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ అతి త్వరలో దానికి ఎమ్మెల్యే చేతుల మీదుగా విగ్రహా ప్రతిష్టకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుబోతుల రాంమ్మూర్తి, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, కడియాల వెంకట్రామయ్య, పుల్లూరి బాలరాజు, చెరుకుపల్లి రవి,పేరెల్లి నరసయ్య, సీతారాములు, దేశిని నాగేష్, గట్టు శ్రీను, ఈసం రాంమ్మూర్తి, బొమ్మ కంటి రాంబాబు, సపవట్ రాందాస్, పెనుగొండ పుల్లయ్య, మొండితోక యాకుబ్, కొల్లిపాక రవి, బోడ సాయి, గంగావత్ రాంకి, పసుపులేటి సతీష్, భూక్య బాలకృష్ణ, బుర్ర దుర్గారావు, మాచర్ల సుక్కయ్య, మాదారపు వీరేందర్, బాదావత్ వెంకన్న, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్యకు హరిత నివాళి

### రామయ్య జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

### వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య



**కొత్తగూడ ఏప్రిల్ 18 తొవ్వ:**

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం లో వన ప్రేమి జన ప్రేమి స్వచ్ఛంద సేవా సంఘం, అటవీ శాఖ,పర్యావరణ ప్రేమికుల ఆధ్వర్యంలో మండల కేంద్రం లో పద్మశ్రీ వన జీవి రామయ్య కు హరిత నివాళులు అర్పిస్తూ ర్యాలీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది.అనంతరం అంగడి సెంటర్ లోని భారీ వృక్షానికి వన జీవి రామయ్య చిత్ర పటాన్ని ఏర్పాటు చేశారు.ప్రజలను ఉద్దేశించి వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య మాట్లాడుతూ వనజీవి రామయ్య మన మధ్యలో లేకపోయినా ఆయన పర్యావరణానికి కోటికి పైగా వృక్షా లను నాటి భూమిమీద ఉన్న సమస్త జీవకోటికి ఆదర్శ ప్రాయుడు అయ్యాడు, భవిష్యత్ తరాలకు హరిత పితామహుడు అయ్యాడు భూమి మీద ఉన్న పశు పక్ష్యాధులకు తోబుట్టువు అయ్యాడు అందుకే ప్రతి ఒక్కరు పద్మశ్రీ వనజీవి రామయ్య జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని మొక్కలను విరివివిగా పెంచి పర్యావరణ పరిరక్షణ కొరకు పాటుపడాలని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణానికి రామయ్య చేసిన సేవను గుర్తించి ఏకో పార్కులకు పద్మ శ్రీ వన జీవి రామయ్య నామకరణం చేయాలని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బండ్ పై వన జీవి రామయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అతని జీవిత చరిత్రను పాఠ్యంశాలలో చేర్చినట్లయితే విద్యార్థులు బాల్యం నుండే పర్యావరణం, మొక్కల పెంపకం పైన ఆసక్తి కనబరిచి పర్యావరణం కాపాడడంలో ఎంతో ఆసక్తి కనబరుస్తారని వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య అన్నారు.ఈ కార్యక్రమం లో కొత్తగూడ మండల విద్యాశాఖధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, సాదిరెడ్డి పల్లి పాఠ శాల హెడ్ మాస్టర్ కల్తీ శ్రీనివాస్ పర్యావరణ ప్రేమికులు మంకిడి ఉపేందర్, గట్టి సమ్మయ్య, జోగా సంపత్, ఈసం సమ్మయ్య, పత్తిపాక వెంకన్న చారి,పూనెం సందీప్,ఏంపల్లి రమేష్,అటవీ శాఖ సిబ్బంది రాకేష్, అశోక్, రవి, రమేష్, భాగ్య, రజిని, లక్ష్మీ, వసుమతి, శిరీష తదితరులు పాల్గోన్నారు.

## ఉద్యమకారుల పేరు నమోదు కార్యక్రమం




**యాదాద్రి జిల్లా:వలిగొండ: తొవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 18**

వలిగొండ పట్టణ కేంద్రంలో ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల పేరు నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ తప్పకుండా నెరవేరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ పేరు నమోదు చేసుకున్నారు. ఉద్యమకారుల ఉద్యమకారుల ఫోరానికిసిపిఐ మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, గీత పనివారాల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పలుసం స్వామి, చేనేత సహకార సంఘం నాయకుడు వలిగొండ పట్టణ సిపిఎం పార్టీ కార్యదర్శి గర్దాసు నరసింహ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, సాయి తదితరులు మద్దతు పలికారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ వలిగొండ మండల, పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్ గౌడ్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మైసొల్ల ప్రవీణ్ , చిలుగూరి సత్తిరెడ్డి, దంతూరి సత్తయ్య, బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి,సీలోజు శ్రీరాములు, కొత్త రామచంద్ర బిజెపి నాయకులు, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య, ఉమ్మడి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, కళాకారుల జిల్లా అధ్యక్షులు మల్లం వెంకటేశం, కదిరేని స్వామి,కన్నెకంటి శ్రీనివాస్ చారి,ఐటిపాముల పుష్ప, ఎక్కలదేవి శ్రీనివాస్, ఉద్యమ కళాకారుల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు ఎదురు గట్ల యాదగిరి, సందయ్య, చిన్న యాదగిరి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈరోజు జరిగిన కార్యక్రమంలో సుమారు 70 మంది ఉద్యమకారులు తమకున్న ఆధారాలతో నమోదు చేసుకున్నారు.

## పార్టీ ప్రతిష్టకై కార్యకర్తలు కృషి చేయాలి



**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: ఏప్రిల్ 18**

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టకై కార్యకర్తలంతా ఏకమై ముమ్మరంగా కృషి చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు మిర్జా ఫజల్ బేగ్ కోరారు శుక్రవారం రామన్నపేట లో జరిగిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్టీ పూర్వ వైభవం తీసుకురావడానికి గ్రామ గ్రామాన ఇంటింటికి తిరిగి కృషి చేయాలని కోరారు. స్థానిక మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోడులను పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వెంటవెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు కోరారు. ఈ కార్యక్రమంలో రుద్రవరం యాదగిరి. కంటి గణేష్, దండుగల రాములు ,సత్యం, రుద్రవరం యాదగిరి, కొంపెల్లి అశోక్ ,చింత లక్ష్మణ్, రాపోలు బలరాం, బొబ్బిలి నరసింహ, వడ్లకొండ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ సైకిల్ యాత్ర ముగింపు సభను జయప్రదం చేయండి



**యాదాద్రి జిల్లా:రామన్నపేట: తోవ్వ ప్రతినిధి :ఏప్రిల్ 18**

డ్రగ్స్,గంజాయి,ఆన్లైన్ బెట్టింగ్ లపై యువతను చైతన్య పరుస్తూ డివైఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్ర 20వ తేదీ ఆదివారం రోజున రామన్నపేట మండల కేంద్రంలో ముగుస్తుందని ఈ సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం డివైఎఫ్ఐ నాయకులు స్థానిక ఎస్సై మల్లయ్య గారి చేతుల మీదుగా కరపత్రాలు విడుదల చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్,జిల్లా సహాయ కార్యదర్శి మెట్టు శ్రవణ్,మండల అధ్యక్షులు శానగొండ రామచంద్రం,మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు నీల ఐలయ్య, చెన్నోజు వినయ్ చారి, గంటపాక శివ, అప్పం సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వశక్తి భవన నిర్మాణానికి భూమి పూజ
## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**వీర్నపల్లి, ఏప్రిల్ 18(కరీంనగర్ న్యూస్ విలేఖరి)**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంలో అనుమతి పత్రాలను పొందిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. వీర్నపల్లి మండలంలో కలెక్టర్ శుక్రవారం పర్యటించారు.రూ. 40 లక్షల నిధులతో స్వశక్తి భవన నిర్మాణానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన.**

అనంతరం కలెక్టర్ లాల్ సింగ్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా గ్రౌండింగ్ పూర్తయి పనులు మొదలుపెట్టిన నిర్మాణాలను పరిశీలించారు. అలాట్మెంట్ ఆర్డర్ పొందిన వారందరూ త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలని ప్రభుత్వం 4 విడతల్లో అందించే రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం నిర్మాణాలను చేసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు మొత్తం 107 ఇండ్లకు అలాట్మెంట్ ఇవ్వగా, ఇప్పటిదాకా 20 గ్రౌండింగ్ పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.

**భోజనాలు ఎలా ఉన్నాయి?...**

ఈ సందర్భంగా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వంటగదిలో సరుకులు, కూరగాయల నాణ్యతను పరిశీలించారు అనంతరం విద్యార్థులతో మాట్లాడారు.



# కన్నప్ప అద్భుతంగా ఉంటుంది




మంచు విష్ణు కీలక పాత్రలో ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కన్నప్ప' ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్ర ప్రచారంలో భాగంగా మంచు విష్ణు పలు విషయాలపై మాట్లాడారు. ముఖ్యంగా దక్షిణాది చిత్రాలను హిందీ ప్రేక్షకులకు మరింత చేరువ చేయాలన్నారు. అన్ని వర్గాలు, భాషల వారు చూసేలా మనం సినిమా తీస్తున్నప్పుడు హిందీ ప్రేక్షకుల వద్దకు కూడా వెళ్లి మన సినిమాను ప్రచారం చేసుకోవాలని అన్నారు. అందుకే 'కన్నప్ప' నా గత చిత్రాల మార్కెట్‌కన్నా మించిపోవడమే కాదు, భారీ బడ్జెట్‌తో రూపొందించాం. ఈ సినిమాను ఎక్కువ మంది ప్రేక్షకుల ముందుకు తీసుకెళ్లాలన్నది మా ఆలోచన. మా 'కన్నప్ప' ప్రేక్షకులను సంభ్రమాశ్చర్యాలకు గురిచేస్తుంది. ఎన్నో అద్భుతమైన కథలు ఇంకా ఉన్నాయి. అవి కార్యరూపం దాల్చే విషయమై బాలీవుడ్ స్టార్స్‌తో ఇప్పటికే చర్చలు కొనసాగిస్తున్నాం అని మంచు విష్ణు అన్నారు. ప్రజలెప్పుడూ వీళ్లు దక్షిణాది, వాళ్లు ఉత్తరాది నటులు అని చూడరు. అందరూ మన నటులే అనుకుంటారు. దర్శక-నిర్మాతలు మూలాలకు వెళ్లి కథా రచనపై దృష్టిపెట్టాలి. అప్పుడే అందులోని భావోద్వేగాలను కథలోకి తీసుకురాగలరు. ప్రస్తుతం దక్షిణాది చిత్రాలు ఇదే పంథాను అనుసరిస్తున్నాయి. అదే సమయంలో విజయాల రేటు మాత్రం అన్ని ఇండస్ట్రీల్లోనూ ఒకేలా ఉంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ ఇండస్ట్రీలను బాలీవుడ్‌కు వ్యతిరేకంగా చూపించడం సరైనది కాదని నా అభిప్రాయం అని అన్నారు.

## గుడి కావాలంటున్న
# ఊర్వశి రౌతేలా

వెండితెరపై హీట్ పుట్టించే ఊర్వశి రౌలేతా... ఆఫ్ స్క్రీన్ లో తన నోటి దురదతో వివాదాలు కోరి తెచ్చుకుంటుంది. మొన్నామధ్య తాను నటించిన సినిమా వందకోట్లు రాబట్టింది, కియార నటించిన సినిమా ప్లాప్ అయిందని కామెంట్స్ చేసింది. రోజు రోజుకి ఈ బ్యూటీకి పైత్యం పెరిగిపోతుందనే చెప్పాలి. తాజాగా మరోసారి అతిగా అనిపించే కామెంట్స్ చేసింది ఊర్వశి. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ' నార్త్ ఇండియాలో నా పేరు మీద ఓక గుడి ఉంది. బద్రీనాథ్ టెంపుల్ పక్కన ఉన్నఊర్వశి టెంపుల్ నా కోసం కట్టారు. అలాగే టాలీవుడ్ లో చిరు సీనియాతో ఎంట్రీ ఇచ్చి బ్యాక్ టు బ్యాక్ స్టార్ హీరోల సినిమాలతో నాకు ఫ్యాన్స్ వచ్చారు. నార్త్ లో లాగే నాకు సౌత్ లో కూడా నా ఫ్యాన్స్ గుడికట్టాలని కోరుతున్నాను' అని చెప్తోంది. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. పైత్యం ఎక్కువైతే ఇంతే ఇలానే మాట్లాడుతారని బాలీవుడ్ బ్యూటీపై నెటిజన్స్ ట్రోలింగ్ చేస్తున్నారు.

# పంజాబ్ పటాకా..

### - మెరిసిన చాహల్, యాన్సన్ - ఆర్‌సీబీపై ఘన విజయం - వర్షంతో 14 ఓవర్లకు కుదింపు



బెంగళూరు: ఐపీఎల్-18లో ప్రత్యర్థులను వారి సొంత వేదికలపై చిత్తు చేస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ).. తమ సొంత ఇలాఖాలో మాత్రం మరోసారి ఓటమివైపు నిలిచింది. చిన్నస్వామి స్టేడియంలో ఆడిన గత రెండు మ్యాచ్‌ల్లో మాదిరిగానే పంజాబ్‌తోనూ అదే రిపీట్ అయింది. శుక్రవారం వర్షం అంతరాయంతో 14 ఓవర్లకు కుదించిన మ్యాచ్‌లో పంజాబ్ ఐదు వికెట్ల తేడాతో ఆర్‌సీబీపై ఘన విజయం సాధించింది. ఆర్‌సీబీ నిర్దేశించిన 96 పరుగుల ఛేదనలో పంజాబ్ 12.1 ఓవర్లలో 98/5 స్కోరు చేసింది. నేహాల్ వధేరా(19 బంతుల్లో 33 నాటౌట్, 3ఫోర్లు, 3సిక్సలు) జట్టు విజయంలో కీలకమయ్యాడు. హాజిల్‌వుడ్(3/14), భువనేశ్వర్(2/26) ఆకట్టుకున్నారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఆర్‌సీబీ.. బ్యాటర్ల వైఫల్యంతో 14 ఓవర్లలో 95/9కే పరిమితమైంది. అనిశ్చితికి మారుపేరైన ఆర్‌సీబీ బ్యాటింగ్ లైనప్.. ఓపెనర్లు నిష్క్రమించగానే పెవిలియన్‌కు క్యూ కట్టింది. సాల్ట్ (4), కోహ్లీ (1), లివింగ్‌స్టోన్ (4), జితేశ్ (2), కృనాల్ (1) అలా వచ్చి ఇలా వెళ్లారు. టిమ్ డేవిడ్ (26 బంతుల్లో 50 నాటౌట్, 5 ఫోర్లు, 3 సిక్సర్లు), రజత్ పటీదార్ (18 బంతుల్లో 23, 1 ఫోర్, 1 సిక్స్) ఆదుకోకుంటే ఆ జట్టు పరిస్థితి మరింత ఘోరంగా ఉండేది. పంజాబ్ బౌలర్లలో మార్కో యాన్సన్ (2/10), చాహల్ (2/11), అర్ష్‌దీప్ సింగ్ (2/23), హర్‌ప్రీత్ (2/25) తలా రెండు వికెట్లు తీసి ఆర్‌సీబీని కట్టడిచేశారు.

**క్యూ కట్టారు!**

వర్షం కారణంగా ఆలస్యంగా ఆరంభమైన మ్యాచ్‌లో ఒక ఇన్నింగ్స్‌ను 14 ఓవర్లకు కుదించగా.. బెంగళూరు బ్యాటర్లు అవి ఆడటానికీ తంటాలు పడ్డారు. 'కింగ్స్' బౌలర్ల ధాటికి ఆర్‌సీబీ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. అర్ష్‌దీప్ వరుస ఓవర్లలో బెంగళూరుకు బ్యాక్ టు బ్యాక్ షాకులిచ్చాడు. మొదటి ఓవర్‌లో సాల్ట్‌ను బోల్తా కొట్టించిన అతడు.. తన మరుసటి ఓవర్లో కోహ్లీని ఔట్ చేసి ఆర్‌సీబీని దెబ్బకొట్టాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకొచ్చిన లివింగ్‌స్టోన్‌ను.. నాలుగో ఓవర్లో బార్ట్‌లెట్ పెవిలియన్‌కు పంపాడు. ఆరో ఓవర్లో బంతినందుకున్న చాహల్.. జితేశ్ శర్మను ఔట్ చేసి బెంగళూరును కోలుకోలేకుండా చేశాడు. కృనాల్‌తో పాటు లివింగ్‌స్టోన్ స్థానంలో ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన బందగె (1) సైతం జాన్సన్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరారు. సహచర బ్యాటర్లంతా పెవిలియన్ చేరుతున్నా 18 బంతులాడిన సారథి పటీదార్.. చాహల్ 8వ ఓవర్లో లాంగాఫ్ వద్ద బార్ట్‌లెట్ చేతికి చిక్కడంతో ఆర్‌సీబీ ఆశలు అడుగంటాయి. అయితే ఆఖర్లో డేవిడ్ మెరుపులతో బెంగళూరు ఆ మాత్రం స్కోరైనా చేయగలిగింది. బార్ట్‌లెట్ ఓవర్లో రెండు ఫోర్లు కొట్టిన డేవిడ్.. హర్‌ప్రీత్ ఆఖరి ఓవర్లో మూడు సిక్సర్లు బాది ఈ లీగ్‌లో తన తొలి అర్ధ శతకాన్ని నమోదుచేశాడు. ఆర్‌సీబీ నిర్దేశించిన 96 పరుగుల లక్ష్యఛేదనను పంజాబ్ నెమ్మదిగా మొదలుపెట్టింది. భువనేశ్వర్ వేసిన తొలి ఓవర్‌లో 3 పరుగులే రాగా రెండో ఓవర్ నుంచి పంజాబ్ ఓపెనర్లు ప్రియాన్ష్, ప్రభ్‌సిమ్రన్ బ్యాట్లు ఝులిపించారు. దయాల్ రెండో ఓవర్‌లో ప్రియాన్ష్ స్లిప్‌పై నుంచి కొట్టిన షాట్ బౌండరీకి దూసుకెళ్లింది. భువీ ఓవర్‌లో ఔటయ్యే ప్రమాదం నుంచి బయటపడ్డ ప్రభ్‌సిమ్రన్ వరుసగా రెండు ఫోర్లు కొట్టి డేవిడ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో తొలి వికెట్‌కు 22 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్‌పడింది.

# కౌన్సిలర్ సునీల్ కొడుకు హల్‌చల్!

**ఉప్పల్‌లో దోస్తులతో కలిసి ఖుష్ అగర్వాల్ హంగామా**

**క్రికెటర్లతో ఫొటోలు, గేట్ దగ్గర వీఐపీ ట్రీట్‌మెంట్**

**స్టేడియంలో రీల్స్‌తో సోషల్‌మీడియాలో పోస్టులు**




హైదరాబాద్, ఆట ప్రతినిధి: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ)లో అధికార దుర్వినియోగం యథేచ్ఛగా సాగుతున్నది. మనల్ని అడిగేది ఎవరూ అన్న రీతిలో కౌన్సిలర్ సునీల్ అగర్వాల్ కొడుకు ఖుష్ అగర్వాల్ ఉప్పల్ రాజీవ్‌గాంధీ స్టేడియంలో హల్‌చల్ చేశాడు. తన దోస్తులతో కలిసి నానా హంగామా చేసిన ఉదంతం తాజాగా వెలుగులోకి వచ్చింది. అపెక్స్ కౌన్సిల్ సభ్యుడైన సునీల్ అగర్వాల్ అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఖుష్ అగర్వాల్ ఇష్టారాజ్యంగా స్టేడియంలో కలియతిరిగిన వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. వీఐపీ ట్రీట్‌మెంట్‌ను తలపిస్తూ కాంగ్రెస్ పార్టీ కండువాతో పాటు ఎమ్మెల్యే స్టిక్కర్ ఉన్న కారులో దోస్తులతో కలిసి స్టేడియం మెయిన్ గేట్ నుంచి లోపలికి వస్తున్న దృశ్యం ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా బయటికొచ్చింది. నిబంధనలను మొత్తం తుంగలో తొక్కుతూ సునీల్ కొడుకు ఖుష్ అగర్వాల్ స్టేడియంలో తన స్నేహితులను వెంటపెట్టుకుని తిరుగడం విమర్శలకు తావు ఇస్తున్నది. అంతటితో ఆగకుండా స్టేడియంలోని తన తండ్రి సునీల్ కుర్చీలోనే కూర్చుని రీల్స్ షూటింగ్ చేయడం అతని నిర్వాకాన్ని బయటపెట్టింది. స్టార్ క్రికెటర్లతో కలిసి దిగిన ఫొటోలు కూడా ఇన్‌స్టా రీల్స్ ద్వారా వెలుగులోకి వచ్చాయి. రీల్స్ హంగామాతో విమర్శలు వెల్లువెత్తగానే అప్రమత్తమైన ఖుష్ అగర్వాల్ వెంటనే డిలీట్ చేశాడు. ఇదిలా ఉంటే గతంలోనూ సునీల్ అగర్వాల్ అపెక్స్ కౌన్సిల్‌లో సభ్యుడిగా ఉన్న సమయంలోనూ ఖుష్ అగర్వాల్..హెచ్‌సీఏ అండర్-19 జట్టుకు ఎంపికయ్యాడు. పరస్పర విరుద్ధ ప్రయోజనాలకు పాల్పడినందుకు గాను వీరిపై ఎథిక్స్, అంబుడ్స్‌మన్‌కు అప్పట్లో కొందరు ఫిర్యాదులు చేశారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

తొవ్వ
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వను స్మూర్తి
epaper.thovvanews.in
web:thovvanews.in
శనివారం, 19 -04-2025
హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 262 ఎడిటర్ : ముఖేష్ వీరంటి పేజిలు : 4 వెల : 5/-

# భగవద్గీతకు,భారత నాట్యశాస్త్రానికి అరుదైన గుర్తింపు....

## యునెస్కో మెమోరీ ఆఫ్ వరల్డ్ రిజిస్టర్ లో చోటు...




తొవ్వ . నెట్ డెస్క్ ఏప్రిల్ 18:

సనాతన ధర్మ ప్రతీక భగవద్గీతకు, భారతముని రచించిన నాట్యశాస్త్రానికి అరుదైన గుర్తింపు లభించింది. భగవద్గీతతో పాటు నాట్యశాస్త్రా నికి యునెస్కో మెమోరీ ఆఫ్ వరల్డ్ రిజి స్టర్ చోటు దక్కింది. ఈ విషయాన్ని వెల్లడిస్తూ ప్రధాని నరేంద్రమోడీ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. దీనిపై హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడు గర్వించదగిన విషయమన్నారు. ఇది భారతీయ సంస్కృ తి, తాత్విక వారసత్వానికి దక్కిన గుర్తిం పుగా పేర్కొన్నారు. 'ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడికి గర్వకారణమైన క్షణం! యునెస్కో మెమోరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్లో గీత, నాట్యశాస్త్రం చేర్చడం మన కాలాతీత జ్ఞానం, గొప్ప సంస్కృతికి ప్రపంచవ్యాప్త గుర్తింపు వచ్చింది. భగవ ద్గీత, నాట్యశాస్త్రం శతాబ్దాలుగా నాగరి కత, చైతన్యాన్ని పెంపొందించాయి. అవి ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ప్రధాని ఎక్స్ పోస్టు పెట్టారు.

# ఎంఎంటీఎస్ అత్యాచార ఘటనలో బిగ్ ట్విస్ట్....

## అత్యాచారమే జరుగలేదు ... రీల్స్ చేస్తూ ట్రైన్ ప్రమాదం .
## తప్పుదోవ పట్టించిన యువతిపై చర్యలు తీసుకోవాలని నెటిజన్ల డిమాండ్

తొవ్వ ,అంతర్జాలం .ఏప్రిల్ 18:

తెలంగాణ రాష్ట్రంలో (సంచలనం సృష్టించిన ఎంఎంటీఎస్ రైలులో అత్యాచార ఘటనలో కీలక మలుపు చోటు చేసుకుంది. మార్చి 22న ఎంఎంటీఎస్ రైలులో అత్యాచారం జరిగిదంటూ ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే యువతి పోలీసులు తప్పుదోవ పట్టించినట్లు బయటపడింది.



అసలు ఆమెపై అత్యాచారమే జరగలేదని నిర్ధారణ అయ్యింది. దీంతో ఈకేసును పోలీసులు మూసివేశారు. అయితే అసలు ఏం జరిగిందో తెలిసి పోలీసులు కూడా షాక్ అయ్యారు. ఇంతకీ పోలీసులను యువతి ఎలా తప్పుదోవ పట్టించింది.. అసలేం జరిగిందో ఇప్పుడు తెలుసుకుందాం.ఇప్పటి యువతకు రీల్స్ పిచ్చి అధికం. ఎక్కడ పడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు రీల్స్ కోసం తెగ ఆరాటపడుతుంటారు. ఒక్కో సారి రీల్స్ చేస్తూ ప్రాణాలను కూడా రిస్క్‌లో పెట్టేస్తారు. ఆ కోవకు చెందిందే ఈ యువతి కూడా. సదరు యువతి ఎంఎంటీఎస్ రైళ్లో రీల్స్ చేసేందుకు ప్రయత్నించింది. అయితే రీల్స్ చేస్తుండగా ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి కిందపడింది యువతి. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ఇంట్లో తెలిస్తే మందలిస్తారనమే భయంతో తాను చేసిన పనిని కప్పిపుచ్చుకునేందుకు సరికొత్త నాటకానికి తెరతీసింది ఆమె. తనపై అత్యాచారం జరిగిందంటూ కట్టుకథను అల్లేసింది. అదే విషయాన్ని పోలీసులను చెప్పి.. వారిని కూడా బురిడీకొట్టించే ప్రయత్నం చేసింది. పోలీసులకు అనుమానం రాకుండా సక్సెస్‌ఫుల్‌గా తప్పుదోవ పట్టించింది కూడా.అయితే ఎంఎంటీఎస్‌లో యువతిపై అత్యాచార ఘటనను మాత్రం పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. ఎలాగైనా నిందితుడిని పట్టుకోవాలని ఆ దిశగా ప్రయత్నాలు చేపట్టారు. నిందితుడి కోసం తీవ్రంగా శ్రమించారు కూడా . ఈ క్రమంలో అసలు విషయం బయటపడింది. దాదాపు 250 సీసీ కెమెరాలను జల్లెడపట్టారు పోలీసులు. 100 మందికిపైగా అనుమానితులను ప్రశ్నించారు. కానీ ఎక్కడా కూడా ఎలాంటి ఆధారం దొరకకపోవడంతో తీవ్ర గందరగోళంలో ఉండిపోయారు. చివరకు అనుమానం వచ్చిన పోలీసులు యువతిని గట్టిగ ప్రశ్నించగా అసలు నిజం బయటకు వచ్చింది. అసలు తనపై అత్యాచారం జరగలేదని.. రీల్స్ చేస్తూ ట్రైన్‌లో నుంచి కింద పడినట్లు పోలీసుల ఎదుట నిజం ఒప్పుకుంది యువతి. దీంతో పోలీసులు యువతిని తీవ్రంగా మందలించినట్లు తెలిస్తోంది. ఇలాంటి ప్రయత్నాలు మరోసారి చేయొద్దని హెచ్చరించినట్లు సమాచారం. అయితే జరగని అత్యాచారాన్ని జరిగిందంటూ పోలీసులను ఉరుకులు పరుగులు పెట్టించిన యువతిపై.. ఇదేం పని అంటూ ప్రతిఒక్కరూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**వివరాలు**

అనంతపురం జిల్లాలోకు చెందిన ఓ యువతి స్విగ్గీలో పనిచేస్తూ మేడ్చల్‌లోని ఓ హాస్టల్‌లో ఉంటోంది. మార్చి 22న సెల్‌ఫోన్ రిపేర్ కోసం సికింద్రాబాద్‌కు వచ్చిన యువతి తిరిగి రాత్రి సమయంలో తెల్లాపూర్ నుంచి మేడ్చల్ వైపు వెళ్లే ఎంఎంటీఎస్ రైలులో ఎక్కింది. ఇక్కడ కట్ చేస్తే.. అల్వాల్ స్టేషన్ సమీపంలో గాయాలతో ఉన్న యువతిని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు అక్కడకు చేరుకుని యువతిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఏం జరిగిందని పోలీసులు ప్రశ్నించగా.. ఎంఎంటీఎస్ రైలులలో ఒంటరిగా ఉన్న తనపై ఓ వ్యక్తి బలాత్కారం చేయబోయాడని.. దీంతో భయంతో కదులుతున్న రైలులో నుంచి బయటకు దూకినట్లు చెప్పుకొచ్చింది. యువతి స్టేట్‌మెంట్ ఆధారంగా కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనుమానితులను ప్రశ్నించారు కూడా. ఎన్నో సీసీ టీవీ ఫుటేజ్‌లు కూడా పరిశీలించారు. ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో చివరకు యువతిని ప్రశ్నించగా.. తనపై అత్యాచారం జరగలేదని, రీల్స్ చేస్తూ కిందపడ్డాను అంటూ అసలు విషయాన్ని బయటపెట్టింది యువతి..

# కేసముద్రం లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

తొవ్వ , ప్రతినిధి ఏప్రిల్ 19:

కేసముద్రం మండల కేంద్రంలో గుడ్ ఫ్రైడే




పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించారు కేసముద్రం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి క్రైస్తవులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు ఈ సందర్భంగా కరుణామయాడు యేసు జయ అనే నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు . ఈ కార్యక్రమాన్నికేసముద్రం మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ప్రపంచ శాంతి కోసం యేసు జన్మించాడని అయన మార్గం శాంతి ప్రేమ కరుణ అని గుర్తు చేశారు , అదేవిధంగా దైవ సేవకులు కేఎంపిఎఫ్ మండల అధ్యక్షులు మునిగె జోసెఫ్ సురేష్ గారు మాట్లాడుతూ సర్వ మానవాళికి యేసే నిజమైన రక్షకుడని అని కొనియాడుతూ , నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమిచాలనే మాటను గుర్తు చేస్తూ అలా జీవించాలి అని సూచించారు అలాగే కేఎంసీవైఎఫ్ ఆధ్యక్షులు వెంకట్ కన్న మాట్లాడుతూ కేసముద్రం ప్రజల కోసం ప్రార్థనలు చేసి గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారుఈ కార్యక్రమంలో నాయకులు అల్లం నాగేశ్వర్ రావు, రావుల మురళీ, చిలువేరు సమ్మయ్య గౌడ్ , నీలం దుర్గేశ్, బిర్రు వెంకన్న, పురం రాజమని రమేష్, జాతోత్ హరీష్ నాయక్, వల్లందాస్ రవి, కొమ్ము నాగరాజు, గొడిశాల వెంకన్న, శంకర్, చాగంటి కిషన్ దైవసేవకులు మల్లెపాక తిమోతి గారు, పిల్లి కుమార స్వామి, ఆశీర్వాదం, ప్రభుజీవన్, థామస్ రెడ్డి, రూబెన్ పాల్, మహేందర్, సుధాకర్, ఫిలిప్, పేతురు, ఇశ్రాయేలు, కశ్మీనాథ్, రవి కుమార్, జాన్ వెస్లీ, జాన్ మెహబూబ్, శ్రీధర్, పీటర్ సింగ్, లాజరస్ గౌడ్, కర్నాకర్, విల్సన్, పృథ్వీరాజ్, బనిషెట్టి వెంకటేష్ మరియు ఎసివైఎఫ్ నాయకులు జన్ను మహేందర్, తిప్పర్తి శ్రీధర్, కర్నాకర్ యువకులు, విశ్వాసులు క్రైస్తవులు అంతా పాల్గొన్నారు

## ప్రధాని చిత్తశుద్ధి నిరుపిచ్చుకోవాలి

## కేటీఆర్ హెచ్ సి యు భూములపై కామెంట్




తొవ్వ ,డెస్క్ ,ఏప్రిల్ 19బీ

పర్యావరణంపై ప్రధాని మోదీకి ఉన్న చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని బీఆర్?ఎస్? వర్కింగ్? ప్రెసిడెంట్? కేటీఆర్? అన్నారు. కంచ గచ్చిబౌలి అటవీ ప్రాంత విషయంలో మోదీ ఆవేదన కేవలం మాటలకే పరిమితం కాకుండా భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ చేపట్టి కాంగ్రెస్?, బీజేపీ కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సూచించారు.

## బెట్టింగ్ యాప్‌లకు మరో విద్యార్థి బలి



తొవ్వ ,ఎల్బీ నగర్ ప్రతినిధి .ఏప్రిల్ 18:
హైదరాబాద్ - అత్తాపూర్, రెడ్డి బస్తీలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య.మాసబ్ ట్యాంక్ %జీచీఖ%లో %వీ ాఎవష్ట్ర% చదువుతున్న పవన్.బెట్టింగ్ యాప్స్ లో బెట్టింగ్‌కు పాల్పడిన ఒకే సారి 1లక్ష పోగొట్టుకున్న యువకుడు.తనవద్ద ఉన్న ఐఫోన్, రాయల్ ఎన్ ఫీల్డ్ బైక్‌ను అమ్ముకొని బెట్టింగ్‌కు పాల్పడ్డ పవన్.తల్లిదండ్రులు పంపిన డబ్బులను సైతం బెట్టింగ్లో పెట్టిన పవన్.ఒక్క రూపాయి కూడా లాభం రాకపోవడంతో తీవ్ర మనస్థాపం చెంది బలవన్మరణం.పవన్ స్వస్థలం గద్వాల్ జిల్లా.. తీవ్ర విషాదంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులు.

## గుంతల ప్రమాదాలు పెరుగుతున్నాయని తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి



తొవ్వ ,ఎల్బీ నగర్ ప్రతినిధి .ఏప్రిల్ 18:
, నిజాంపేటలోని ప్రగతినగర్‌లో గుంతల ప్రమాదాలు పెరుగుతున్నాయని, తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్వాసితులు కోరుతున్నారు. ఓపెన్ ట్రెంచ్‌లు మరియు అధ్వాన్నమైన రోడ్లు ప్రజల భద్రతను ప్రమాదంలో పడేస్తున్నాయి. ఎక్కువ మంది గాయపడకముందే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ రోడ్లను మరమ్మతులు చేయాలని, బహిర్గతమైన గోతులను కప్పాలని స్థానికులు కోరుతున్నారు

## హైదరాబాద్:ట్రాన్స్‌జెండర్లకు మద్దతుగా టీఎస్ఆర్టీసీ అవగాహన పోస్టర్లు

తొవ్వ ,ఎల్బీ నగర్ ప్రతినిధి .ఏప్రిల్ 18:
హైదరాబాద్: ట్రాన్స్‌జెండర్లకు మద్దతుగా టీఎస్ఆర్టీసీ అవగాహన పోస్టర్లు ఆవిష్కరించారు ట్రాన్స్‌జెండర్ల పట్ల సమాజంలో అవగాహన పెంచే దిశగా టీఎస్ఆర్టీసీ కీలక అడుగు వేసిందని టీఎస్ ఆర్టీసీ అధికారులు తెలిపారు . రాష్ట్రంలోని ప్రముఖ స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవగాహన పోస్టర్ల ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ పోస్టర్లు రాష్ట్రవ్యాప్తంగా అన్ని బస్ డిపోలు, స్టేషన్లలో ప్రదర్శించనున్నారు.టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ ఐపీఎస్ ట్రాన్స్ విజిబిలిటీ డే సందర్భంగా ఈ పోస్టర్లను విడుదల చేశారు. ప్రజా రవాణా వ్యవస్థను అందరికీ అనుకూలంగా మార్చాలనే ఆ సంస్థ సంకల్పాన్ని ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు

## హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో కొత్త రైనో ఫుడ్ కోర్ట్ ప్రారంభం



తొవ్వ ,ఎల్బీ నగర్ ప్రతినిధి .ఏప్రిల్ 18:
హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్ ఖడ్గమృగం ఎన్‌క్లోజర్‌కు ఆనుకుని రైనో ఫుడ్ కోర్ట్ అనే కొత్త సౌకర్యాన్ని ప్రారంభించింది. మృగవాణి రెస్టారెంట్లు రిసార్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యం కింద అభివృద్ధి చేయబడింది. ఫ్టీడ్ ఫుడ్ కోర్ట్ 300 కంటే ఎక్కువ మంది కూర్చునే సామర్థ్యాన్ని కలిగి ఉంది సందర్శకులకు భోజన సమయంలో ప్రత్యక్ష జంతువుల ఆవరణల వీక్షణను అందిస్తుంది. పచ్చని వాతావరణంలో చిరుతిళ్లు, భోజనం, పానీయాలు అందించే ఈ సదుపాయాన్ని 10 ఏళ్ల పాటు మృగవాణికి లీజుకు ఇచ్చారు. జూలో సందర్శకుల సౌకర్యాలను మెరుగుపరచడం ఈ చొరవ లక్ష్యం. ఈ ప్రాజెక్టును తెలంగాణ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ ఐఎఫ్ఎస్ ఆర్.ఎం.డోబ్రియాల్ ప్రారంభించారు.

## వీధి కుక్కపిల్లలను నేలకేసి కొట్టి చంపేసిన వ్యక్తి

తొవ్వ ,ఎల్బీ నగర్ ప్రతినిధి .ఏప్రిల్ 18:
సికింద్రాబాద్ అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మచ్చ బొల్లారంలో ఆశిష్ అనే వ్యక్తి వీధిలో తిరిగే కుక్కపిల్లలపై కర్కశంగా ప్రవర్తించి వాటిని హతమార్చాడు. అతడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తమ పెంపుడు శునకం దగ్గరికి వీధి కుక్కలు వస్తున్నాయన్న కోపంతోనే వాటిని చంపినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని పోలీసులు తెలిపారు. సీసీ కెమెరాలో రికార్డ్ అయిన దృశ్యాలు.

# ప్రజా ప్రభుత్వం లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగనివ్వం ..

## రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది ...

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్

తొవ్వ , కేసముద్రం ప్రతినిధి ఏప్రిల్ 19:

.ప్రజా ప్రభుత్వం లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగనివ్వం రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మహబూబాబాద్ శాసన సభ్యులు శంకర్ నాయక్ అన్నారు . శుక్రవారం కేసముద్రం మండలం పరిధిలోని మహమూద్ పట్నం ఉప్పరపల్లి గ్రామాలలో పిఏసిస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు..సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహించడానికి క్వింటాకు 500 బోనస్ అందిస్తున్నట్లు గుర్తుకు చేశారు. రైతులకు ఉచిత కరెంట్, రుణ మాఫీ, రైతు భరోసా, 500బోనస్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రజా ప్రభుత్వం అని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మర్రి రంగారావు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు,కేసముద్రం పిఏసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న,వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు దశ్రు నాయక్,బండారు దయాకర్,మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సురేష్, గోపడివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్,మాజీ సర్పంచ్ శ్రీను,మహమూద్ పట్నం గ్రామ కమిటీ అధ్యక్షుడు మిట్టగడుపుల యాకూబ్, ఉప్పరపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు నూకల వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ డైరెక్టర్స్ గోపాల్ రెడ్డి,సారంగం,గాంధసిరి వెంకన్న, రంజీ,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వెంకన్న, ఏవో వెంకటేశ్వర్లు,గ్రామ కమిటీ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ





**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

శనివారం 19 ఏప్రిల్ 2025 పేజీలు 2


తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

## ట్రైన్‌లో అత్యాచారం ఘటన అంతా..ఉత్తిదే

**యువతి నాటకం నడిపినట్లు గుర్తించిన పోలీసులు**

హైదరాబాద్,ఏప్రిల్18: రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ట్రైన్‌లో అత్యాచారయత్నం ఘటన కేసు ఇప్పుడు సంచలన మలుపు తిరిగింది. యువతి పై జరిగినదన్న అత్యాచారం అబద్ధంగా తేలింది. ఈ కేసులో రైల్వే పోలీసులు చేపట్టిన లోతైన దర్యాప్తులో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చేస్తూ ట్రైన్ లోనుండి జారిపడిన యువతి, అనంతరం తనపై అత్యాచారం జరిగిందని కథ అల్లింది. ఆమె కథనాల ఆధారంగా పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో అనుమానితులుగా 100 మందిని పోలీసులు విచారించగా, అసలు విషయానికి దగ్గరయ్యారు. కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పోలీసులు 250 సీసీటీవీ కెమెరాల ఫుటేజీ ని పరిశీలించారు.



# ఇన్‌చార్జి మార్పు ఉంటుందా?

కరీంనగర్ :

కాంగ్రెస్ కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌ఛార్జిని మార్చుతారని ఆ పార్టీలో ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఏ పార్టీకైనా జిల్లా రాజకీయాల్లో జిల్లా కేంద్ర అసెంబ్లీ నియోజక వర్గ రాజకీయాలు, ఆ రాజకీయాలకు నాయకత్వం వహించే నేతలు కీలకంగా ఉంటారు. దీంతో కాంగ్రెస్‌కు జిల్లా అధ్యక్ష పదవి ఎంత ముఖ్యమో కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవికి అంత ప్రాధాన్యం ఉన్నది. గత ఎన్నికల్లో ఈ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పురమల్ల శ్రీనివాస్ పోటీ చేసి ఓడిపోయారు. ఎమ్మెల్యేలు లేని చోట ఆ పదవికి పోటీ చేసిన వ్యక్తినే నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా భావించడం ఆనవాయితీగా వస్తున్నది. పురమల్ల శ్రీనివాస్ తొలుత మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచరుడిగానే ఉంటూ వచ్చినా ఆ తర్వాత క్రమంలో కొంత స్వతంత్రంగా వ్యవహరించడం ప్రారంభించారు.

## నామినేటెడ్ పోస్టుల కోసం అనుచరుల పేర్ల ప్రతిపాదన

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా వెలిచాల రాజేందర్‌రావు, అసెంబ్లీ నియోజక వర్గ ఇన్‌చార్జి పురమల్ల శ్రీనివాస్ ఉన్నా వారు ఆ పదవుల్లో నామమాత్రంగా మారిపోయారనే విమర్శలు వచ్చాయి. మంత్రి పొన్నం ప్రభాకర్ మాటే ఇక్కడ చెల్లుబాటవుతూ వారిద్దరూ ఆయన చెప్పిన దానికి తలూపడం మినహా చేసేదేమి లేని విధంగా మారిపోయారనే భావన పార్టీ వర్గాల్లో ఉంది. ఈ పరిస్థితి నుంచి బయటపడి పురమల్ల నామినేటెడ్ పదవుల విషయంలో తాను కొందరి పేర్లను ప్రతిపాదిస్తూ జాబితాను తయారు చేసి ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సమర్పించారు. మరికొన్ని విషయాల్లోనూ ఆయన ఇలాగే వ్యవహరించడం జిల్లా మంత్రి పొన్నంకు ఆగ్రహం కలిగించారని సమాచారం.

డీసీసీ కార్యాలయంలో

నియోజకవర్గ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి తాను నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్నా తనను ఏమాత్రం సంప్రదించకుండా నిధులు తదితర కేటాయింపులు చేస్తూ మంత్రి పొన్నం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. పర్యటన విషయాలు తనకు సమాచారం ఇవ్వడం లేదని, ఇసుక కాంట్రాక్టులు, పార్కు నిర్వహణ కాంట్రాక్టు తనకు కావాల్సిన వారికి ఇప్పించుకున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారం పార్టీలో తీవ్ర కలకలానికి దారితీసింది. ఈ వ్యవహారంపై కొందరు నియోజకవర్గ నాయకులు టీపీసీసీకి ఫిర్యాదు చేశారు. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ పురమల్ల శ్రీనివాస్‌కు షోకాజ్ నోటీస్ జారీ చేసింది. ఆయన దానికి ఏ జవాబు ఇచ్చారో.. పార్టీ ఏమి ఆలోచించిందో.. కాని ఆ వ్యవహారంపై ఆ తర్వాత ఏలాంటి ప్రకటన వెలువడలేదు. అది అక్కడికి సద్దుమణిగినా పురమల్ల శ్రీనివాస్‌ను నియోజకవర్గ ఇన్‌ఛార్జి పదవి నుంచి తొలగిస్తారని ప్రచారం ప్రారంభమైంది. కొద్ది రోజులుగా ఈ ప్రచారం ఊపందుకుంది.

# చెరువులో పడి బాలుడు గల్లంతు.?



### - గజ ఇతగాళ్లతో గాలింపు చర్యలు



**మల్లాపూర్ ఏప్రిల్ 18**

13 సంవత్సరాల బాలుడు చేరవులో పడి గల్లంతైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన పుట్ట పోశయ్య-కవిత లకి ఇద్దరు కుమారులు. మొదటి కుమారుడు రాజేష్(13) మండలంలోని మోగిలిపేట్ గ్రామంలో వల్ల చిన్న నాన్న దగ్గర ఉండి ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి విద్య అభ్యసిస్తున్నాడు. గత 8రోజుల క్రితం సెలవు పై మల్లాపూర్ లో ఉన్న తల్లిదండ్రుల వద్దకు వచ్చాడు. శుక్రవారం మల్లాపూర్-గుండంపల్లి మార్గ మధ్యంలో ఉన్న లింగన్న చెరువు ప్రాంతంలో పశువుల కాపరికి సహాయకుడిగా వెళ్లిన బాలుడు ఆచూకీ తొరకకపోవడంతో గాలింపు చెర్యలు చేపట్టారు. అతనికి కోసం వెతుకుతున్న క్రమంలో చెరువు ఒడ్డు పైన బాలుడి బట్టలు, చెప్పులు కనిపించడంతో చెరువులో దిగి గల్లంతయినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. బాలుడి ఆచూకీ కోసం గజ ఈతగాల్ల సహాయంతో పోలీసులు చెరువులో గాలింపు చర్యలు చేపట్టినట్లు మల్లాపూర్ ఎస్ ఐ రాజు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మహిళ యూ టర్న్

## (ప్రచండ రూపిని)

### తొవ్వ ముచ్చట్లు...



దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాల మేడలు రంగుల గోడలు కాదు ప్రతి పౌరుడు సమాజం పట్ల కుటుంబం పట్ల బాధ్యతగా విధిగా మసులుకొని జీవించడమే సంఘజీవి యొక్క లక్షణం అప్పుడే ఈ సమాజం అంతరాలు లేని సమాజంగా ప్రశాంతమైన జీవ నం కొనసాగిస్తుంది. కానీ ఆధునిక కాలంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే మహిళల యొక్క జీవన విధానం వారి శైలి గతంలో కంటే భిన్నంగా వైల్డ్ ఫైర్ గా యూటర్న్ తీసుకున్న విధంగా మారిందని రూపాంతరం చెందిందని నిక్కచ్చిగా చెప్పవచ్చును. ప్రతినిత్యం దేశంలో రాష్ట్రంలో సమాజంలో ఎక్కడ చూసినా పురుషులు మహిళల మీద వరకట్న వేధింపులు ,గృహహింస, రకరకాల కారణాలతో వేధిస్తూ అత్యాచారాలు చివరగా హత్యలు కూడా చేసేవారు. కానీ ప్రస్తుతం ఎక్కడ చూసినా వార్తల్లోనూ దినపత్రికల్లోనూ సమాజం నలుమూలల మహిళ లు పురుషుల పట్ల హత్యలు చేయించడం , భర్తలను చంపించడం జరుగుతుంది. టెక్నాలజీ, ఆధునిక పోకడలు పాశ్చాత సంస్కృతి పేరుతో వింత ధోరణులు అవలంబిస్తూ వారి చర్యలు సమాజం అంతానికి మరీ ముఖ్యంగా పిల్లల యొక్క మనో ధైర్యం దెబ్బతీసే విధంగా ఉంటున్నాయి. ఇందులో ముఖ్యంగా కొన్ని విషయాలు పరిశీలించినట్టయితే ఒక డాక్టరు ఇష్టపడి ప్రేమించి ఒక మహిళను పెళ్లి చేసుకోవడం జరిగింది. ఆయన వృత్తిరీత్యా బిజీగా ఉండడంతో ఆమె బ్యూటీ పార్లర్, జిమ్ లకు వెళ్లడం అలవాటు చేసుకుని అక్కడ వివాహేతర సంబంధానికి అలవాటు పడింది దానితో ఆగకుండా భర్త అడ్డువస్తున్నాడని తన స్నేహితుడు తో కలిసి భర్తను హత్య చేయించింది. మరొక శ్రావణి అనే మహిళ తను పెళ్లికి ముందే ఒకరిని ప్రేమించి తల్లిదండ్రుల ఒత్తిడి మేరకు వేరొకరితో వివాహం చేసుకొని కొన్ని రోజులకే భర్తను హత్య చేయాలని ప్లాన్ ప్రకారం యా సిడ్ దాడి చేసి భర్తను హత్య చేసి ,ఆసుపత్రిలో ప్రియుడిని భర్తగా తల్లిదండ్రులకు అత్తమామలకు నమ్మించే ప్రయత్నం చేసింది. మరొక మహిళ తన స్నేహితులతో కలిసిమెలిసి పార్టీ చేసుకొని తన భర్త చాలా ఎక్కువ వయసు కలవాడని, భావించి తనకు ఉన్న పాత స్నేహితునీ తో మాట్లాడుకుని తన ముగ్గురు పిల్లల్ని విషమిచ్చి చంపి భర్తను హత్య చేయాలనీ చూసింది. మరొక మహిళ స్వదేశానికి వచ్చి అనుకోని సంఘటన ద్వారా ఒక క్యాబ్ డ్రైవర్ ను కలిసి అతనితో ప్రేమలో పడి పిల్లలను పార్కులో వదిలేసి భర్తకు చెప్పకుండా వేరే దేశానికి వెళ్లిపోయింది. రవిత అనే మహిళ తన ప్రియుడు అమర్దీప్ తో కలిసి భర్త ఆయన అమిత్ ను ఇంట్లోనే గొంతు నిలిపి చంపేసింది. రాహుల్ అనే యువకుడ్ని ఆమె భార్య షాపింగకు తీసుకెళ్లి తన ప్రియుడితో కలిసి బీరు సీసాతో తలపై కొట్టి మరీ చంపించింది. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే సమాజంలో ప్రతినిత్యం ఎక్కడో ఒకచోట ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయి. కాకుంటే స్నేహం చేయడం, సహజీవనం కొనసాగించడం కొంతవరకు ఈ సమాజంలో అంగీకరించబడిన విషయం హత్యలు చేయించడం అనేది, చాలా దుర్మార్గం బాధాకరం. గతంలో కేవలం భర్తలు మాత్రమే భార్యలను ఈ విధంగా చేసేవారు కానీ నేడు దాదాపుగా మహిళలు భార్యల రూపంలో ప్రతినిత్యం తెలిసి తెలియక, విచక్షణ జ్ఞానం కోల్పోయి భర్తలను తుద ముట్టిస్తున్నారు. ఆ క్షణికావేశంలో హత్య చేస్తున్నామని గాని తప్పు చేస్తున్నామని గాని భావన లేకుండా ప్రవర్తిస్తున్నారు. తద్వారా పిల్లలు అనాధలం అవడం వారు సమాజం పట్ల ద్వేషం పెంచుకొని సంఘవిద్రోహులుగా తయారయ్యే అవకాశం ఉంది. చట్టాల పట్ల అవగాహన లేకపోవడం, కుటుంబ సభ్యుల పట్ల రిలేషన్ షిప్ కు, విలువ,బాధ్యత ,అర్థం చేసుకునే మెచ్యూరిటీ లేవకపోవడం వల్లనే ఈ అనర్ధాలకు మూల కారణం. మనం చదువుకునే చదువు, మనకు ఉపాధి ,ఉద్యోగం కల్పిస్తుంది కానీ జీవితం పట్ల కుటుంబ వ్యవహారాల పట్ల నైతిక విలువలను జ్ఞానాన్ని ఇవ్వడం లేదు. అంతే కాకుండా ప్రస్తుత విద్యా, విధానం ఏప్పుడు జరిగిన చరిత్ర ,గురించి ఇతర రాజ్యాల గురించి, తెలియపరుస్తుంది .గాని ప్రస్తుత జీవన విధానం కుటుంబ విధానం, సంఘంలో జీవించే పద్ధతులు ఏదైనా అనుకోని సమస్య తలెత్తిన, వివాహ బంధంలో సమస్యలు తలెత్తుతే తట్టుకునే శక్తి ,యుక్తి పాఠ్యాంశాల్లో గాని సమాజంలో గాని చెప్పేవారు లేకపోవడమే. అంతేకాకుండా శారీరక సంబంధాలు తాత్కాలికమే, అనుబంధాలు శాశ్వతం ! అందం ,ఆకర్షణ అనేది ఒక ఊహాజనితమే!! ఎవరి ఆలోచన విధానం లో వారు సహజంగా పురుషుల పట్ల మహిళలకు, మహిళల పట్ల పురుషులకు ఆసక్తి ఉండడం సహజమే. కానీ అది విపరీత ధోరణులకు ,చర్యలకు , భౌతిక చర్యలకు తావివ్వకూడదు.తప్పు చేస్తే శిక్ష తప్పదు .అనే భావన కూడా ఉండాలి !లేకపోవడమే ప్రస్తుత విద్యా విధానంలో మార్పులు చేస్తూ సబ్జెక్టుల వారిగా సైకాలజీ, నైతిక విలువలు, కుటుంబ విధానాలు, వివాహ జీవితం , శారీరక సంబంధాలు పట్ల సరైన జ్ఞానము, ఉండాలి.చదివేది జీవితంలో అనుభవించేది ఒకేలా ఉన్నప్పుడే ఏ సమస్య వచ్చినా మనుషులు తట్టుకోగలరు. మహిళలు ముఖ్యంగా ఇంట్లో ప్రశాంతంగా, ఆధ్యాత్మికంగా ఉండినట్లయితే ఆ ప్రభావం పిల్లల మీద కుటుంబ సభ్యుల మీద పడి అందరూ బాగుంటారని, కుటుంబాలు బాగుంటే ,గ్రామాలు బాగుంటాయి, తద్వారా ఈ సంఘం సమాజం యావత్ దేశం, బాగుంటుందని విలువలతో కూడిన జీవనం అలవాటు చేసుకోవాలి.

**విశ్లేషణ:**

**కూనూరు. శ్రీనివాస్ గౌడ్**

# బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేయండి

**- రామగిరిలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశం**

**- మండల అధ్యక్షుడు రవీందర్**

**రామగిరి, ఏప్రిల్ 18:**

బీఆర్ఎస్ పార్టీ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు గుర్తు చేయాలని మండల అధ్యక్షుడు శంకేశి రవీందర్ తెలిపారు. శుక్రవారం రామగిరి సెంటినరీ కాలనీలోని విన్నీ బాంకెట్ హాల్‌లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ, ఈ నెల 27న జరగనున్న రజతోత్సవ సభను ఘనంగా నిర్వహించేందుకు మంథని నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మార్గదర్శకత్వంలో రామగిరి మండలంలో ఈ సన్నాహక సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. సభ విజయవంతం కావాలంటే ప్రతి గ్రామంలో కార్యాచరణ ప్రారంభించాలని, నాయకులు, కార్యకర్తలు, మహిళా విభాగం, యువజన నేతలు అందరూ సమిష్టిగా ముందుకు రావాలన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను



ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలకు గుర్తు చేయాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో కమన్పూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ, సిద్దనరీ కాలనీ టౌన్ అధ్యక్షుడు కాపరబోయిన భాస్కర్, మాజీ సర్పంచ్ జగన్నాథం హరీష్ నాయకులు మ్యాదరబోయిన కుమార్ యాదవ్, దుబ్బాక సత్య రెడ్డి, రోడ్డ శ్రీనివాస్, బుర్ర శంకర్ గౌడ్, ఆసం తిరుపతి, వేగోళపు మల్లయ్య గౌడ్, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసి చైర్ పర్సన్

**జమ్మికుంట, ఏప్రిల్18 :**

కమలాపూర్ మండల కేంద్రంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాజరైన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న - సదానందం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పద్మశ్రీ అవార్డు అందుకున్నందుకు శుభాకాంక్షలు తెలిపి, తన అలుపెరుగని పోరాటంతో ఎస్సీ వర్గీకరణ కు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు..ఈ సందర్భంగా పుల్లూరి స్వప్న - సదానందం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల క్రితం రిజర్వేషన్ పోరాట సమితి స్థాపించి మాదిగ జాతికి విద్య ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని ఊరు ఊరుణ వాడ వాడన తిరిగి సైకిల్ యాత్రల పాదయాత్రలు చేసి దళిత బిడ్డలకు జరుగుతున్న అన్యాయాన్ని అర్థమయ్యే విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లి నేడు ఎస్సీ వర్గీకరణకు కృషిచేసిన




మందకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకట్ స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గెటి సదానందం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో వడ్ల కటింగ్ తో రైతులకు తీవ్ర నష్టం జరిగింది

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సుల్తానాబాద్ ఏప్రిల్ 18 :**

సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లె, గొల్లపల్లి, సాంబయ్య పల్లి, ఐతరాజు పల్లి, భూపతిపూర్, గర్రెపల్లి, బొంతకుంటపల్లి, నరసయ్య పల్లి, నీరుకుల్ల, గట్టేపల్లి, కదంబాపూర్, తొగర్రాయి గ్రామాల్లో శుక్రవారం సింగిల్ విండో, ఐకెపి ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ... ఆరుగాలం కష్టపడి, చెమటోడ్చి పండించిన రైతుల కష్టార్జితాన్ని గత ప్రభుత్వంలోని పెద్దలు కటింగ్ ల పేరిట ఏ విధంగా అవినీతికి పాల్పడినారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. తాము పూర్తి పారదర్శకంగా రైతులకు న్యాయం చేకూర్చేందుకు పనిచేస్తున్నామని చెప్పారు. అధికారంలో లేనప్పుడు వడ్ల కటింగ్ లకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, ఎమ్మెల్యేగా గెలిచినాక మాటకు కట్టుబడి ఎక్కడ కటింగ్లు లేకుండా వడ్ల కొనుగోలు జరుపుతున్నామని చెప్పారు. సెంటర్లోకి ధాన్యం తీసుకువచ్చి తక్ పట్టీలను పొంది రైతులు నిరంధిగా ఉండవచ్చని, 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని ఎమ్మెల్యే గారు చెప్పారు. ఈ సారి కూడా సన్న వడ్లకు బోనస్ అందిస్తామని చెప్పారు. గత సీజన్లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు 1234 కోట్ల రూపాయలు అందించగా, అందులో ఒక్క పెద్దపల్లి నియోజకవర్గంలోనే అత్యధికంగా 59 కోట్ల 15 లక్షల రూపాయల బోనస్ ను రైతులు పొందారని చెప్పారు. అకాల వర్షాల వల్ల దురదృష్టవశాత్తు పంటలకు నష్టం జరిగితే రైతులు అధైర్య పడవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. దెబ్బతిన్న వడ్లను కూడా కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ



ఇళ్ళను మంజూరు చేస్తామని చెప్పారు.సుల్తానాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో సిసి రోడ్లకు గాను రూ.1.52 కోట్ల రూపాయలను మంజూరు చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ సందీప్ రావు, కోట వీణ రామ్ రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్,మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, డిపిఎం నాగేశ్వర్ రావు, ఏపిఎం లు శ్రీనివాస్ గీత సింగిల్ విండో సీఈవోలు బొంగోని శంకర్ బూరుగు సంతోష్ మహమ్మద్ నబియోధిన్ అధికారులు కాంగ్రెస్ నాయకులు పన్నాల రాములు, కళ్ళేపల్లి జానీ, తిరుమల్ రావు, గుజ్జెట్టి వెంకన్న, బండారి రమేష్, బక్కయ్య, రాజి రెడ్డి, తిరుపతి రెడ్డి, పులి వెంకటేషం, బొజ్జ అజయ్, చంద్రయ్య,మురళి,విజేందర్, ఆర్నకొండ సాగర్, గడ్డం అనిల్, పోచంపల్లి రాజు, రమేష్, సతీష్, సంపత్ రావు, రాజు, సందీప్, చక్రధర్, సతీష్, రాజన్న, శ్రీనివాస్ రావు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా వార్తలు

తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి



# సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ లో చిత్రలేఖన పోటీలు.

తొవ్వ ,హన్మకొండ ,ఏప్రిల్ 19:
సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలోఈ నెల 20 వ తేదీ ఆదివారం హనంకొండ పబ్లిక్ గార్డెన్ లో రెండు చిత్రలేఖన పోటీలు జరగనున్నాయని సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల శనివారం ప్రకటన ద్వారా తెలిపారు.ఆదివారం ఉదయం 9 గంటలకు వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ( యూ.ఎన్. ఓ. అనుబంధ సంస్థ) సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త నిర్వహణలో భిన్నత్వం లో ఏకత్వం అనే అంశం పై చిత్రకళా పోటీలు నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. అదే రోజు చార్లీ చాప్లిన్ జయంతి పురస్కరించుకుని సాయంత్రం 4.30 గంటలకు రోజా క్రియేషన్స్ ,సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ సంయుక్త నిర్వహణలో చార్లీ చాప్లీన్ అనే అంశం పై కూడా చిత్రకళా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఉదయం జరిగే పోటీ నాలుగు విభాగాలుగా ఉంటుందని.. పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంస పత్రం, విజేతలకు బహుమతులు ఉంటాయని, ఉదయం జరిగే పోటీ కూడా నాలుగు విభాగాల్లో ఉంటుందని , పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంస పత్రం తో పాటు జ్ఞాపిక ను ప్రముఖుల చేతుల మీదుగా అందజేస్తారని, కావలసిన సామాగ్రి వెంట తెచ్చుకోవాలని, డ్రాయింగ్ షీట్ అందిస్తారని సూచించారు... శనివారం సాయంత్రం లోపు పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు 8143643337 లో సంప్రదించవచ్చని తెలిపారు..







# అర్హులైన యూనివర్సిటీ కాంట్రాక్ట్ ,పార్ట్ టైం అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

## -పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, ఉపాధ్యక్షులు

తొవ్వ,హనంకొండ ,ఏప్రిల్ 19:




తెలంగాణ రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో అన్ని అర్హతలు ఉండి దశాబ్దకాలంపైగా బోధన కొనసాగిస్తున్న కాంట్రాక్ట్ , పార్ట్ టైం అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృధ్వి, ఉపాధ్యక్షులు బి.నరసింహారావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత (పి.డి.ఎస్.యు) కె.యు. అధ్యక్షులు బి.బాలక్రిష్ణ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కాంపాటి పృధ్వి, బి.నరసింహారావు లు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ యూనివర్సిటీలో బోధిస్తున్న కాంట్రాక్ట్ మరియు పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలకు భరోసాతో కూడిన భద్రత కల్పిస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీ.వో.నెంబర్ 21 తీసుకువచ్చి యూనివర్సిటీల్లో బోధిస్తున్న కాంట్రాక్ట్ ,పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలను ప్రశ్నార్ధకంగా మార్చుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కాంట్రాక్ట్ పార్ట్ టైం అధ్యాపకుల వ్యవస్థనే లేకుండా చేస్తామని చెప్పిన కేసీఆర్ పదేళ్లయినా కాంట్రాక్టు వ్యవస్థను రూపుమాపకుండా వారితో ఎట్టి చాకిరి చేయించుకున్నాడని, అదే తరహాలో నేడు రేవంత్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి కాంట్రాక్టు ర్ట్ టైం అధ్యాపకులుగా కొనసాగుతున్న వారిని ,వారి కుటుంబాలను శాశ్వతంగా అంధకారంలోకి నెట్టి వేసే కుట్రలకు పాల్పడుతున్నాడని తీవ్రంగా దుయ్యబట్టారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాంట్రాక్ట్ పార్ట్ టైం అద్యపకులకు తగిన న్యాయం చేయాలని కోరారు.. లేకపోతే అన్ని విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.